28-10-2022,

అమరావతి.

భారీగా పెరగనున్న ప్రభుత్వ మెడికల్ పీజీ సీట్లు.

అమరావతి:

- రాష్ట్రంలో వైద్య విద్యకు స్వర్ణయుగం.

- వైద్య ఆరోగ్యరంగంపై ముఖ్యమంత్రి తదేక దృష్టి కారణంగా సానుకూల ఫలితాలు.

- రాష్ట్రంలో గణనీయంగా పెరగనున్న ప్రభుత్వ మెడికల్ పీజీ సీట్లు.

- ప్రమాణాలకు అనుగుణంగా సిబ్బందిని ఉంచడంతో పెరగనున్న సీట్లు.

- 2019 వరకూ రాష్ట్రంలో మెడికల్ పీజీ సీట్ల సంఖ్య 970.

- ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత తీసుకున్న చర్యల కారణంగా 2022లో మరో 207 సీట్లు పెరుగుదల.

- ఇప్పుడు అదనంగా 746 సీట్లకు దరఖాస్తు చేసేందుకు అవకాశం. ఈ ఏడాదిలో ఈ సీట్లు పెరుగుదల దాదాపు ఖరారు.

- అంటే స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2019 వరకూ మొత్తంగా రాష్ట్రంలో ఉన్న పీజీ సీట్లు 970 అయితే ఈ మూడున్నరేళ్లలోనే మరో 953 సీట్లు పెరిగనట్టు అవుతుంది.

- మూడున్నరేళ్లలోనే మెడికల్ పీజీసీట్లు రెట్టింపు అవుతున్నాయి.

- తద్వారా పెద్ద సంఖ్యలో వైద్య నిపుణుల రూపంలో మానవవనరుల తయారీ.

- ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా వైద్య బోధనా సిబ్బందిని నియమిస్తున్న ప్రభుత్వం.

- 1254 అసిస్టెంట్ ప్రొఫెసర్లని నియమించారు. 106 ప్రొఫెసర్ పోస్టులను క్రియేట్ చేశారు, 312 అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులను క్రియేట్ చేశారు, 832 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను క్రియేట్ చేసిన ప్రభుత్వం. వేగంగా వీటిని భర్తీ చేసే ప్రక్రియ.

- అవసరమనుకుంటే ప్రైవేటు రంగంలో ఇచ్చే భారీ వేతనాలను ప్రభుత్వరంగంలోనూ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఇప్పటికే ఆదేశాలు జారీచేశారు.

- ఇప్పటికే వాక్ఇన్ ఇంటర్వ్యూలాంటి పద్ధతులను వైద్యారోగ్యశాఖ అవలంబిస్తోంది.

- దీంతో ప్రభుత్వ మెడికల్ పీజీ సీట్ల పెరుగుదలకు మార్గం సుగమమైంది. ఇది ఒక శుభపరిణామమని అధికారులు పేర్కొంటున్నారు..

- దీనివల్ల స్పెషాల్టీ, సూపర్ స్పెషాల్టీ వైద్య సేవలు గణనీయంగా మెరుగుపడ్డమే కాకుండా, వైద్య రంగంలో నిపుణుల సంఖ్య పెరుగుతుందన్న అధికారులు.

- ముఖ్యమంత్రి తీసుకున్న చర్యల కారణంగానే సానుకూల ఫలితాలు వచ్చాయన్న అధికారులు.

- రాష్ట్రంలో కొత్తగా నిర్మాణం అవుతున్న మెడికల్ కాలేజీల్లో బోధనావసరాలకు ఇది ఉపయోగపడుతుందన్న అధికారులు.

- 17 మెడికల్ కాలేజీలు పూర్తైతే, నిర్ణీత సమయానికి సుమారు మరో 3 వేల పీజీసీట్లుకూడా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్న అధికారులు.

- దీనివల్ల రాష్ట్రంలో జనాభాకు అవసరాలకు తగినట్టుగా, ప్రతి ప్రాంతంలోకూడా అత్యంత నాణ్యమైన వైద్యం ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి వస్తుందని పేర్కొన్న అధికారులు.